



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం,
మే 13, 2026

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-



కోర్టుకు హాజరు కావాలంటూ

## కవితకు నోటీసులు

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌తో రైల్ రోకో

కవితపై కేసు నమోదు చేసిన రైల్వే పోలీసులు

విచారణకు రావాలంటూ సికింద్రాబాద్‌లోని సెకండ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు సమన్లు



## హైదరాబాద్‌లో బాలుడిపై వీధికుక్కల దాడి.. పరిస్థితి విషమం

## హైకోర్టును ఆశ్రయించిన బండి సంజయ్ కుమారుడు



బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ పై పోక్సో కేసు

17 ఏళ్ల బాలికను వేధించాడంటూ కేసు నమోదు

కేసు కొట్టివేయాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించిన సంజయ్



# ధాన్యం సేకరణలో వేగం పెంచాలి

కలెక్టర్లు క్షేత్రస్థాయిలో ప్రత్యక్ష పర్యవేక్షణ చేయాలి

రైతులకు ఎక్కడా ఇబ్బందులు తలెత్తొద్దన్న సీఎం రేవంత్‌రెడ్డి

గన్నీ బ్యాగులు, లారీలు, హమాలీల కొరతపై కఠిన ఆదేశాలు

జాప్యం చేసిన కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసుల హెచ్చరిక

గోదాముల సమస్యకు తాత్కాలిక ఏర్పాట్ల సూచన

అకాల వర్షాల దృష్ట్యా ప్రత్యేక కార్యాచరణకు ఆదేశాలు

హైదరాబాద్: రాష్ట్రంలో ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల ప్రక్రియను మిషన్ మోడ్‌లో వేగవంతంగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని స్పష్టం చేశారు. కలెక్టర్లు స్వయంగా పరిస్థితులను పరిశీలిస్తేనే సమస్యలు తగ్గుతాయని, ఎక్కడైనా నిర్లక్ష్యం చోటుచేసుకుంటే సంబంధిత కలెక్టర్లే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. రాష్ట్రంలో ధాన్యం సేకరణ పురోగతి, మొక్కజొన్న కొనుగోళ్ల పరిస్థితిపై క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వివిధ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాల వారీగా కొనుగోళ్ల పరిస్థితి, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, రవాణా మరియు నిల్వ సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగులు, హమాలీలు, వాహనాల కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు

(మిగతా 2వ పేజీలో)

# నీట్ యూజీ రద్దు

దేశవ్యాప్తంగా 22 లక్షల మంది విద్యార్థులకు షాక్

పేపర్ లీకేజీ ఆరోపణలతో పరీక్ష రద్దు చేసిన ఎన్టీఏ

రాజస్థాన్‌లో వెలుగుచూసిన వాట్సాప్ ప్రశ్నాపత్రం కలకలం

విచారణను సీబీఐకి అప్పగించిన కేంద్రం

డెహ్రాడూన్ నుంచి ప్రారంభమైన లీక్ వ్యవహారం

విద్యార్థులతో ఆటలాడారని కేంద్రంపై రాహుల్ విమర్శలు




న్యూఢిల్లీ: జాతీయ వైద్య విద్య అర్హత ప్రవేశ పరీక్ష (నీట్-యూజీ) 2026కు సంబంధించిన ప్రశ్నాపత్రం లీకైనట్లు వచ్చిన ఆరోపణలు దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపాయి. పరీక్ష నిర్వహణలో విశ్వసనీయత దెబ్బతిన్న నేపథ్యంలో మే 3న నిర్వహించిన నీట్ (యూజీ) పరీక్షను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) సోమవారం ప్రకటించింది. త్వరలోనే కొత్త పరీక్ష తేదీలను వెల్లడిస్తామని తెలిపింది. ఇప్పటికే పరీక్ష రాసిన విద్యార్థులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. కొత్త తేదీలు ఖరారైన తర్వాత తాజా అడ్మిట్ కార్డులు జారీ చేస్తామని పేర్కొంది. ఈ ఏడాది జరిగిన నీట్ పరీక్షకు దేశవ్యాప్తంగా సుమారు 22 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇంత పెద్ద స్థాయిలో నిర్వహించే జాతీయ పరీక్షపై లీకేజీ ఆరోపణలు రావడంతో విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. రాజస్థాన్‌లో ప్రశ్నాపత్రం వాట్సాప్ ద్వారా విస్తృతంగా ఫార్వార్డ్ అయినట్లు గుర్తించడంతో అనుమానాలు మరింత బలపడ్డాయి. ఒకచోట మాత్రమే లీక్ జరిగినా, అది అనేకమందికి చేరినట్లు అధికారులు ప్రాథమికంగా నిర్ధారించినట్లు సమాచారం. ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు చేపట్టేందుకు కేసును సీబీఐకి అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే రాజస్థాన్ పోలీసుల స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ (ఎస్ఓజీ) దర్యాప్తు జరుపుతుండగా, లీకేజీ వ్యవహారం విస్తృత స్థాయిలో ఉండే అవకాశం కనిపించడంతో కేంద్ర దర్యాప్తు సంస్థను రంగంలోకి

(మిగతా 2వ పేజీలో)

## జూన్ 2న ఇందిరమ్మ ఇళ్ల రెండో దశ ప్రారంభం

ఆదిలాబాద్‌లో లాంఛనంగా షురూ చేయనున్న ప్రభుత్వం

లబ్ధిదారుల ఎంపికపై ఈ నెల 21న కేబినెట్‌లో చర్చ

పేదలు నివసిస్తున్న ప్రాంతాలకే సమీపంలో ఇళ్ల నిర్మాణం

5--8 కి.మీ పరిధిలోనే కాలనీలు ఏర్పాటు చేయాలని ఆదేశం

హైదరాబాద్‌లో అర్హులకు ఈ నెలాఖరులోగా మంజూరు ప్రక్రియ

ప్రభుత్వ భూముల ఆక్రమణలపై కఠిన చర్యల హెచ్చరిక



హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో దశ పంపిణీని జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదిలాబాద్‌లో ప్రారంభించనున్నట్లు రెవెన్యూ, హౌసింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. రెండో దశ అమలుకు సంబంధించిన విధివిధానాలపై ఈ నెల 21న జరగనున్న మంత్రివర్గ సమావేశంలో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. హైదరాబాద్‌లోని హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన

(మిగతా 2వ పేజీలో)



## కాంగ్రెస్ పాలనపై తీవ్ర అసంతృప్తి

బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావడం ఖాయం కేసీఆర్

ప్రజాక్షేత్రంలో చురుగ్గా పనిచేయాలని నేతలకు పిలుపు

పనిచేయని నేతలను పక్కన పెడతామని హెచ్చరిక

డిజిటల్ విధానంలో పార్టీ సభ్యత్వ నమోదు ఆదేశం

ప్రతి నియోజకవర్గానికి ప్రత్యేక సమన్వయకర్త నియామకం

బూత్ స్థాయి కార్యకర్తలకు విస్తృత శిక్షణ కార్యక్రమం

హైదరాబాద్: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొందని బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనపై జనాల్లో అసంతృప్తి రోజురోజుకూ పెరుగుతోందని, ప్రజలు మళ్లీ బీఆర్ఎస్ వైపు ఆశగా చూస్తున్నారని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో తిరిగి బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం ఎర్రవల్లిలోని తన నివాసంలో నిర్వహించిన పార్టీ కీలక సమావేశంలో కేసీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు. సమావేశానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీమంత్రి హరీశ్‌రావుతో పాటు

(మిగతా 2వ పేజీలో)

## నా కుమారుడు తప్పు చేస్తే శిక్ష తప్పదు

చట్టం ముందు అందరూ సమానమేనన్న బండి సంజయ్

కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకున్నారని ఆవేదన

'నా బిడ్డను క్రిమినల్‌లా చూపించడం బాధించింది'

కుట్రలు చేసిన వారిని వదిలిపెట్టనని హెచ్చరిక

కార్యకర్తలే తన అసలైన కుటుంబమన్న కేంద్ర మంత్రి

హిందూ ఏక్తా యాత్రలో భావోద్వేగ ప్రసంగం



కరీంనగర్: "నా కుమారుడు నిజంగా తప్పు చేసి ఉంటే వందశాతం చట్టపరమైన శిక్షను ఎదుర్కోవాల్సిందే.. చట్టం ముందు అందరూ సమానమే" అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. తన కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన కేసు నేపథ్యంలో తొలిసారిగా భావోద్వేగంగా స్పందించిన ఆయన, కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న రాజకీయ దాడులపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కరీంనగర్‌లో మంగళవారం నిర్వహించిన

(మిగతా 2వ పేజీలో)

# తాజ్ పూర్ గ్రామాన్ని సందర్శించిన కేంద్ర గ్రామీణ అభివృద్ధి డిప్యూటీ సెక్రటరీ యోనా యాసీన్

**గ్రామంలోని నర్సరీ మురికి కాలువ ఇంకుడు గుంత పనులపై సంతృప్తి**





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామాన్ని సందర్శించిన కేంద్ర గ్రామీణ అభివృద్ధి డిప్యూటీ సెక్రటరీ గ్రామంలో ని నర్సరీ,ని పరిశీలించారు. గ్రామములో మురికి కాల్వ ఇంకుడు గుంత పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలోని మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమములో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి టి నాగిరెడ్డి, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి సురేష్, ఎంపీడీవో దినకర్, పంచాయతీరాజ్ ఏఈ శ్యాంసుందర్, ఈసీ రాజశేఖర్,ఏపీవో బాలస్వామి గ్రామ పంచాయతీ ర్యాకల సంతోష- శ్రీనివాస్ గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేందర్ మరియు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# త్వయ గుణంగరి మొదటి పుట్టినరోజు పురస్కరించుకొని నిరుపేదలకు అన్నప్రసాద వితరణ

**నిరుపేదలకు అన్నం పెట్టిన చిన్నారికి**

**ఆ భగవంతుడి ఆశీస్సులు ఉంటాయి- కపిల్ కుమార్ అగర్వాల్**





వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో : అమెరికాలోని కాలిఫోర్నియాకు చెందిన త్వాయా గుణమ్‌గరి మొదటి పుట్టినరోజును పురస్కరించుకుని, కృష్ణ గోపాల్ సేవా సమితి మురికివాడ ప్రాంతంలో అల్పాహార కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ, దేవుడు ఈ బాలికను ఎంతగానో ఆశీర్వదించాలని, దాని కారణంగానే ఈరోజు పేదలకు ఈ ఒక్కరోజు అల్పాహారం ఏర్పాటు చేయగలిగామని అన్నారు. నిరుపేదలకు అన్నం పెట్టిన ఆ చిన్నారికి ఆ భగవంతుడి ఆశీస్సులు ఉంటాయని తెలిపారు ఈ సేవా కార్యక్రమంలో అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్‌తో పాటు, కోశాధికారి కుష్ అగర్వాల్, ఇతర సభ్యులు సతీష్ యాదవ్, సంజయ్ ధనావత్, సునీల్ దరాడే మరియు ఆకాష్ ధవాలే పాల్గొన్నారు

# ఈ కార్లను పొరపాటున కూడా కొనకండి.. కొంటే మీ ప్రాణాలు డేంజర్‌లో ఉన్నట్లే!

కారు కొనేముందు ఈ ఒక్క విషయం చెక్ చేయకపోతే.. మీ కుటుంబం మొత్తం డేంజర్‌లో పడ్డట్టే! ఈ కార్లను పొరపాటున కూడా కొనకండి.. కొంటే మీ ప్రాణాలు డేంజర్‌లో ఉన్నట్లే! కారు కేవలం ప్రయాణ సాధనం మాత్రమే కాదు.. అది మన ప్రాణాలను కాపాడే రక్షణ కవచం కావాలి. ఈ రోజుల్లో ప్రతి ఒక్కరూ సొంత కారు కొనాలని కలలు కంటారు. కానీ కారు కొనేటప్పుడు కేవలం డిజైన్, మైలేజ్ చూస్తే సరిపోదు, భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలి. కార్ల భద్రతను పరీక్షించే గ్లోబల్ ఎన్‌క్యాప్ (+చీజూ్రా) సంస్థ క్రాష్ టెస్టుల ద్వారా స్టార్ రేటింగ్స్ ఇస్తుంది. ఈ రేటింగ్‌లో సున్నా (0) స్టార్ వచ్చిందంటే.. ప్రమాదం జరిగినప్పుడు ఆ కారు ప్రయాణికుల ప్రాణాలను ఏమాత్రం కాపాడలేదని అర్థం. మన దేశంలో ఎంతో పాపులర్ అయినప్పటికీ, భద్రత విషయంలో దారుణంగా విఫలమైన కొన్ని కార్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. సున్నా స్టార్ రేటింగ్ తెచ్చుకున్న కార్లలో ప్రధానంగా సిట్రోయెన్, మారుతి సుజుకి ఈకో (జువఏశీ) ముందు వరసలో ఉన్నాయి. సిట్రోయెన్ ఈ-సీ3 ఎలక్ట్రిక్ కారు భద్రత విషయంలో తీవ్రంగా నిరాశపరిచింది. గ్లోబల్ ఎన్‌క్యాప్ క్రాష్ టెస్టులో పెద్దల భద్రతలో 0 స్టార్స్, పిల్లల భద్రతలో కేవలం 1 స్టార్ మాత్రమే సాధించింది. క్రాష్ టెస్ట్ సమయంలో కారు నిర్మాణం (స్ట్రక్చర్) పూర్తిగా అస్థిరంగా ఉన్నట్లు తేలింది. ఇక మారుతి సుజుకి ఈకో విషయానికొస్తే, వ్యాపార, కుటుంబ అవసరాలకు ఎక్కువగా వాడే ఈ వ్యాన్ కూడా సేఫ్టీలో 0 రేటింగ్ తెచ్చుకుంది. ఎయిర్ బ్యాగ్స్ ఉన్నప్పటికీ డ్రైవర్ ఛాతీ, మోకాళ్లపై తీవ్ర గాయాలయ్యే ప్రమాదం ఉందని రిపోర్టులు చెబుతున్నాయి.



# అరబ్ దేశాలకు మోదీ మాస్టర్ స్ట్రోక్.. ఈ ఒక్క ఐడియాతో లక్షల కోట్లు ఆదా



ఇంధన భద్రతే దేశ రక్షణకు అసలైన పునాది.. పరాయి దేశాలపై ఆధారపడితే ఆర్థిక వ్యవస్థకు ఎప్పటికైనా ముప్పే. పశ్చిమాసియాలో జరుగుతున్న తాజా పరిణామాలను గమనిస్తే ఇది అక్షరాలా నిజమనిపిస్తుంది. అక్కడ నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయంగా ముడిచమురు సరఫరా వ్యవస్థలు బాగా దెబ్బతిన్నాయి. ఎప్పుడు ఏ దేశం నుంచి చమురు సరఫరా ఆగిపోతుందోనన్న ఆందోళనలు ప్రపంచాన్ని వెంటాడుతున్నాయి. ఈ సంక్షోభాన్ని ముందే పసిగట్టిన భారత ప్రభుత్వం, దిగుమతి చేసుకునే ముడిచమురుపై ఆధారపడటాన్ని బాగా తగ్గించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పునరుత్పాదక ఇంధన వనరుల వైపు దేశ ప్రయాణాన్ని మరింత వేగవంతం చేసేందుకు కీలక అడుగులు వేస్తోంది. ఎకనమిక్ టైమ్స్ కథనం ప్రకారం.. పెట్రోల్‌లో ఇథనాల్ కలపడం ద్వారా భారత్ ఇప్పటికే అద్భుతమైన ఫలితాలను సాధించింది. ప్రస్తుతం 20 శాతం ఇథనాల్ బ్లెండింగ్ లక్ష్యాన్ని చేరుకోవడం వల్ల దేశానికి ప్రతి ఏటా దాదాపు 4.5 కోట్ల బ్యారెళ్ల ముడిచమురు ఆదా అవుతోంది. అంతేకాకుండా విదేశీ మారక ద్రవ్యం రూపంలో సుమారు రూ.1.5 లక్షల కోట్ల మేర ప్రజాధనం ఆదా అయిందని అధికారిక అంచనాలు చెబుతున్నాయి. ఈ అద్భుత విజయంతో ఉత్సాహంగా ఉన్న కేంద్రం.. ఇప్పుడు పెట్రోల్‌లో ఇథనాల్ శాతాన్ని క్రమంగా 25 శాతానికి పెంచే దిశగా తీవ్రంగా కసరత్తు చేస్తోంది. అయితే వాహనాల ఇంజిన్ల పనితీరు, ఇంధన సామర్థ్యంపై పడే ప్రభావాలను క్షుణ్ణంగా అంచనా వేసిన తర్వాతే ఈ దిశగా అడుగులు వేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

## అనారోగ్యంతో సగర సంఘం నాయకులు కల్లెట్ల పెద్ద మారయ్య మృతి

**పెద్ద మారయ్య మృతి బాధాకరం**

**నల్లగొండ జిల్లా సగర సంఘం నాయకులు**

**40 సంవత్సరాలుగా సగరుల కు అండగా నిలిచిన నాయకుడు- పెద్ద మారయ్య సగర**

**కల్లెట్ల పెద్ద మారయ్య మృతదేహానికి**

**ఘన నివాళులర్పించిన సగర సంఘం నాయకులు**




వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో : నల్లగొండ జిల్లా చండూరు మున్సిపాలిటీ కి చెందిన సగర సంఘం నాయకులు కల్లెట్ల పెద్ద మారయ్య అనారోగ్యంతో మృతి చెందారు. వారి మృతికి సంతాపం తెలిపిన నల్లగొండ జిల్లా సగర సంఘం నాయకులు, కల్లెట్ల పెద్ద మారయ్య మృతి బాధాకరమని పలువురు సగర సంఘం నాయకులు తెలిపారు. సగర సంఘం నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా సగర సంఘం నాయకుడిగా సగరులకు సేవలు చేస్తూ, ఎన్నో వివాదాస్పద సమస్యలను పరిష్కరిస్తూ, ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతూ సగరులకు అండగా నిలిచిన నాయకుడు మృతి చెందడం బాధాకరమని పలువురు తెలిపారు, నేడు వారి అంతక్రియలు చండూరు పట్టణ కేంద్రంలో భవాని నగర్ లో నిర్వహిస్తున్నట్టు సగర సంఘం నాయకులు తెలిపారు.



## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

కొండాపూర్ వార్త మిర్రర్ : హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం రోజు కొండాపూర్ శ్రీ రామ్ నగర్ లో శ్రీ రామ్ నగర్ యూత్ ఆధ్వర్యంలో శ్రీ హనుమాన్ జయంతి అత్యంత వైభవంగా నిర్వహించారు కాలనీ వాసులు, యువత, మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తి భావంతో హనుమాన్ జయంతి నిర్వహించి శ్రీ ఆంజనేయ స్వామివారి కృపాకటాక్షాలను పొందారు.



## చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే12 : జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణశీ లోని గుడేటి రెడ్డి సంఘం లో రాయికల్ పట్టణ, మండలం నకు చెందిన 40 మందికి సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 10లక్షల 70వేల రూపాయల విలువగల చెక్కులను,98 మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ, షాది ముభారక్ పథకం లో భాగంగా మంజూరైన 98 లక్షల 11వేల రూపాయలు విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. ఈ కార్యక్రమం లో మండలం లోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## లోన్ తీసుకున్న వారికి భారీ షాక్.. ఈ బ్యాంకు వడ్డీ పెంపు..

బ్యాంక్ వివిధ కాలపరిమితుల కోసం వీజూ= రేట్లలో 5 బేసిస్ పాయింట్ల వరకు పెంపు, తగ్గింపులు అమలు చేసింది. ఈ కొత్త రేట్లు మే నెల నుంచి అమల్లోకి వచ్చాయి. దేశంలోని అతిపెద్ద ప్రైవేట్ రంగ బ్యాంకుల్లో ఒకటైన తన ఖాతాదారులకు మిశ్రమ వార్తలు తెలిపింది. బ్యాంక్ హోమ్ లోన్లకు సంబంధించిన వడ్డీ రేట్లలో మార్పులు చేసింది. ముఖ్యంగా, 3 సంవత్సరాల మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్‌ను 0.05 శాతం పెంచింది. మరోవైపు, వ్యాపార రుణాలు మరియు కొంతకాలం గల హోమ్ లోన్లపై వడ్డీ రేట్లను 0.05 శాతం తగ్గించింది. దీంతో కొత్తగా లోన్లు తీసుకునే వారికి కొంత ఉపశమనం లభించే అవకాశం ఉంది బ్యాంక్ వివిధ కాలపరిమితుల కోసం రేట్లలో 5 బేసిస్ పాయింట్ల వరకు పెంపు, తగ్గింపులు అమలు చేసింది. ఈ కొత్త రేట్లు మే 7, 2026 నుంచి అమల్లోకి వచ్చాయి. ఈ మార్పుల తర్వాత బ్యాంక్ వీజూ= రేట్లు ప్రస్తుతం 8.05 శాతం నుంచి 8.60 శాతం మధ్య ఉన్నాయి. గతంలో ఇవి 8.10 శాతం నుంచి 8.55 శాతం వరకు ఉండేవి. తగ్గింపు ప్రధానంగా స్వల్పకాలిక రుణాలు తీసుకున్న వారికి ప్రయోజనం కలిగిస్తుంది. ముఖ్యంగా వ్యాపార రుణాలు, వర్కింగ్ క్యాపిటల్ లోన్లు తీసుకున్న కంపెనీలు, అలాగే తక్కువ కాలపరిమితి లోన్లు పొందిన వ్యక్తిగత ఖాతాదారులు దీనివల్ల లాభపడవచ్చు. వీరి లేదా వడ్డీ భారం కొంత తగ్గే అవకాశం ఉంది. అయితే హోమ్ లోన్ తీసుకున్న వారికి మాత్రం ఇది అంత మంచివార్త కాదు. ముఖ్యంగా 3 సంవత్సరాల వీజూ= పెరగడంతో, భవిష్యత్తులో వారి EMIలు పెరిగే అవకాశం ఉంది.



## హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న టిడిపి నేత వల్లారపు శ్రీనివాస్ కుమార్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 12: హనుమాన్ జయంతి సందర్భంగా తార్నాక చౌరస్తాలోని గణేష్ టెంపుల్ ప్రాంగణంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బీజేపీ నాయకులు బండ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజల్లో పాల్గొని శ్రీ ఆంజనేయ స్వామి ఆశీస్సులు పొందారు. అనంతరం బండ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో హాజరైన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలను ప్రత్యేక శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీతాఫలమండి డివిజన్ అధ్యక్షుడు జి.వి. కృష్ణ, సీనియర్ నాయకులు పరిటాల విజయ్ కుమార్, నాగ మల్లీశ్వరి, బండ శివారెడ్డి, కాతా విజయ్ కుమార్, జగదీష్, పొట్టి శీను, జి.ఎం. రమేష్, చందర్ ముదిరాజ్, శంకర్ ముదిరాజ్, వెంకటస్వామి, మురళీకృష్ణ, చంద్రమోహన్, పుప్పాల విజయ్ కుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ బాలాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న... మల్లారపు శ్రీనివాస్ కుమార్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 12 : హనుమాన్ జయంతి సందర్భంగా మెట్టుగూడలోని శ్రీ బాలాంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని శ్రీ ఆంజనేయ స్వామి ఆశీస్సులు పొందారు.అనంతరం ఆలయ నిర్వాహకులు మరియు భక్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వల్లారపు శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఆంజనేయ స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీతాఫలమండి డివిజన్ అధ్యక్షుడు జి.వి. కృష్ణ, సీనియర్ నాయకులు పరిటాల విజయ్ కుమార్, చిరంజీవిరాజు, శేషిరేఖ, జగదీష్, పొట్టి శీను, జి.ఎం. రమేష్, రమాదేవి, పుప్పాల విజయ్ కుమార్, శంకర్ ముదిరాజ్, వెంకటస్వామి, మురళీకృష్ణ, చంద్రమోహన్, చందర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆత్మగౌరవానికి ఇందిరమ్మ ఇండ్లు ప్రతీక

### - కాయితి ఆశాదీప్ రెడ్డి



కల్వకుర్తి, మే 12 వార్త మిర్రర్ ప్రతినిధి:- ఇందిరమ్మ ఇండ్లు పేద ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకలని రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు కాయితి ఆశాదీప్ రెడ్డి అన్నారు. కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు హన్మంత్, శ్రీశైలం నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశాన్ని ప్రారంభించి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆశాదీప్ రెడ్డి మాట్లాడుతూ..పేదల సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సాకారమవుతుందని పేర్కొన్నారు. గత పది సంవత్సరాలుగా ఇల్లు లేని నిరుపేదలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి ఐదు లక్షల రూపాయల వ్యయంతో సొంతింటి కలను నెరవేర్చేందుకు కృషి చేస్తోందన్నారు.ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం పేదల సొంతింటి కలను నిజం చేయడమేనని, ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసాన్ని కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.



## ఆనందోత్సాహాలతో కిరణ్ మై -- విలాస్ రావు వివాహ వార్షికోత్సవ వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 12 : కిరణ్ మై మరియు వి. విలాస్ రావు (మాజీ జాయింట్ డైరెక్టర్, ఏపీఎల్ఐజీ) దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు కుటుంబ సభ్యులు, బంధువులు, ఆత్మీయుల సమక్షంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఆనందోత్సాహాల నడుమ జరిగిన ఈ వేడుకలో కుటుంబ సభ్యుల ప్రేమాభిమానాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు డా. జితేందర్ రావు తనుగుల పాల్గొని దంపతులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. వారు ఆయురారోగ్యాలతో, ఆనందంతో, ఐక్యతతో మరెన్నో సంవత్సరాలు కలిసి జీవించాలని ఆకాంక్షించారు. రేవతి తనుగుల కూడా కార్యక్రమంలో పాల్గొని దంపతులకు ఆశీస్సులు అందించారు. అలాగే విలాస్ రావు తల్లి ఇందుమతి హాజరై దంపతులను ఆశీర్వదించారు. ఈ వేడుకలో దంపతుల కుమార్తెలు, అల్లుడు, మనవలు, మనవరాళ్లు పాల్గొని కుటుంబ ఆనందాన్ని మరింత పెంచారు. కేక్ కటింగ్, ఆత్మీయ సంభాషణలు, కుటుంబ సభ్యుల శుభాకాంక్షలు, చిరునవ్వుల నడుమ కార్యక్రమం ఎంతో ఆహ్లాదకరంగా సాగింది. ఈ వివాహ వార్షికోత్సవ వేడుక కుటుంబ బంధాల మాధుర్యాన్ని, పెద్దల పట్ల గౌరవాన్ని, తరతరాల అనుబంధాన్ని ప్రతిబింబిస్తూ అందరికీ చిరస్మరణీయంగా నిలిచింది.

# జీవవైవిధ్య సంరక్షణతో పర్యావరణ సమతుల్యత సాధ్యం



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 12

జీవవైవిధ్య సంరక్షణతో పర్యావరణ సమతుల్యత సాధ్యమని పొలాస పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు చెప్పారు.మంగళవారం జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామం లో అంతర్జాతీయ మొక్కల ఆరోగ్య దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పొలాస పరిశోధన స్థానం శాస్రవేత్తలు ఆహార భద్రత కోసం మొక్కల జీవ భద్రతపై, ఆరోగ్య జీవవైవిధ్య పరిరక్షణ, పంటల వైవిధ్యీకరణ, నేల ఆరోగ్యం, స్థిర వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో శాస్త్రవేత్తలు వై. స్వాతి, యన్. సుమలత, అగ్రి హబ్ రూరల్ కోఆర్డినేటర్ దివ్యశ్రీ, పాలిటెక్నిక్ విద్యార్థులు, సర్పంచ్ ఎంబారి గౌతమి-వెంకటేష్, ఎఫ్.పి.ఓ చైర్మన్ అత్తినేని శంకర్, డైరెక్టర్లు అత్తినేని రాజన్న, తిరుమల శంకర్, దేవేందర్ రావు, రత్నాకర్ రావు, సీఈఓ రాకేష్, రాజేష్ తదితర రైతులు పాల్గొన్నారు.

# విద్యా వారోత్సవాలకు సర్పంచ్ బెజ్జంకి మోహన్ కు ఆహ్వానం

### ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ పై అవగాహన



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 12

ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో రామాజీపేట గ్రామ సర్పంచ్ బెజ్జంకి మోహన్ కి మంగళవారం నాడు ఎంపీవో రాయికల్ సమక్షంలో ఆహ్వాన పత్రిక అందజేశారు. మే 13న జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించుచున్న నియోజకవర్గ స్థాయి 'సర్పంచుల సమావేశానికి' హాజరు కావలసిందిగా రామాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గజ్జెల నరేందర్, సీనియర్ ఉపాధ్యాయులు సి.హెచ్. విజయ్ కుమార్ కలిసి అతనిని కోరారు.

**విద్యార్థులకు ఉపాధ్యాయుల భరోసా:**

ఇటీవల విడుదలైన ఎస్.ఎస్. సి లో ఉత్తీర్ణత కాలేకపోయినా విద్యార్థిని ఉపాధ్యాయులు స్వయంగా కలిశారు. విద్యార్థి నిరాశ చెందకుండా సప్లమెంటరీ పరీక్షల్లో విజయం సాధించేలా అతనికి అవసరమైన సూచనలు చేశారు.

# పంట సాగులో విత్తనాల ఎంపిక కీలకం

### వ్యవసాయ శాస్త్రవేత్త డా., రాజేశ్వరి



వార్త మిర్రర్, మందమర్రి మే 12:

రైతులు సాగు చేసే పంటల్లో విత్తనాల ఎంపిక కీలకమని నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకుని పంటలు సాగు చేయాలని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త డాక్టర్ రాజేశ్వరి కోరారు. మండలం లోని సశీడ్రోన్ పల్లి రైతు వేదికలో ఏర్పాటు చేసిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో ఆమె హాజరై మాట్లాడారు. రైతులు నాణ్యమైన విత్తనాలను భూమి స్థితిని, నీటిపారుదల సౌకర్యాన్ని బట్టి ఎంచుకో వాలన్నారు. విత్తన శుద్ధి చేసుకోవడం వలన నేల, విత్తనాల ద్వారా పంటపై వచ్చు వివిధ శిలీంద్ర జాతి తెగుళ్లను సమర్థవంతంగా అరికట్ట వచ్చున్నారు. ట్రైకోడెర్మా విరిడి, సూడోమోనాస్ వంటి జీవ శిలీంద్ర నాశినులతో పాటు వేప కషాయం, వేప నూనె విరివిగా వినియోగించుట ద్వారా సమర్థ సస్యరక్షణ జరిగి వివిధ పంటలలో నాణ్యమైన దిగుబడులను పంటలను పొందవచ్చ న్నారు. అధిక సాంద్రత పద్ధతిలో పత్తిని సాగు చేయడం ద్వారా ఎకరానికి 17 నుంచి 18 క్వింటాళ్ల దిగుబడులు పొందవచ్చునని, ఈ పద్ధతిలో సాగు విధానంపై రైతులకు వివరించారు. చెన్నూరు సహాయ వ్యవసాయ సంచాలకులు బానోత్ ప్రసాద్ మాట్లాడుతూ, రైతులు తప్పనిసరిగా పంట మార్పిడి చేయాలని, వరి తరువాత పప్పు ధాన్య పంటలైన పెసర, మినుము, శనగ, కంది వంటి పంటలతో పాటు నూనె గింజల పంటలైన నువ్వులు లేదా మొక్కజొన్న వంటి పంటలు సాగు చేసుకోవాలని తద్వారా భూసారం పెరగడమే కాకుండా పంటలలో చీడపీడల ఉధృతి తక్కువగా ఉంటుందని సూచించారు. వరి దొడ్డు రకాలలో అధిక దిగుబడుల కారణంగా సరైన మార్కెటింగ్ సౌకర్యం లేకుండా ఉండే పరిస్థితి భవిష్యత్తులో ఉంటుందని కావున రైతులు వానాకాలంలో తప్పనిసరిగా సన్న రకాలను సాగు చేయాలని, యాసంగిలో వరి కాకుండా ఇతర పంటల వైపు మొగ్గు చూపాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి కిరణ్మయి, వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి, సారంగపల్లి సర్పంచ్ బచ్చలి రాములు, రైతులు ఎగుడ రాయమల్లు ఫిరోజ్, బండి అయిలయ్య, మధునయ్య, శెట్టి ఓదెలు, బండి మహేందర్, ఆమెన్, గుడి రాజిరెడ్డి లు పాల్గొన్నారు.

## మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వీర హనుమాన్ జయంతి ఉత్సవాలు





సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 12 :

తార్నాకలో వీర హనుమాన్ జయంతి ఉత్సవాలు మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. తార్నాక ఎక్స్ రోడ్డులోని శ్రీ గణపతి దేవాలయంలో జరిగిన ఈ వేడుకలు భక్తి శ్రద్ధల నడుమ ఘనంగా సాగాయి. మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి దంపతులు హనుమంతునికి అత్యంత ప్రీతికరమైన ఆకు పూజను నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాల సందర్భంగా "జై హనుమాన్", "జై శ్రీరామ్" నినాదాలతో తార్నాక ప్రాంతం మారుమోగింది. ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసిపోయి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె. లక్ష్మణ్, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్, జిల్లా అధ్యక్షులు భరత్ గౌడ్, పార్టీ కార్యదర్శి బండారు విజయలక్ష్మి, బద్దం మహిపాల్ రెడ్డి, సుక్క గణేష్ ముదిరాజ్, కరుణాకర్, కొన్నె సంపత్, వీరన్నతో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఆర్కెస్ట్రా బృందం ఆలపించిన జై శ్రీరామ్, ఆంజనేయ స్వామి భక్తి గీతాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమం మొత్తం భక్తి పారవశ్యంలో కొనసాగింది.



## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

వార్త మిర్రర్, మందమర్రి, మే 12:

హనుమాన్ జయంతి వేడుకలు పట్టణంలో, మండలం లోని పలు గ్రామాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని పట్టణం లోని పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయం, మార్కెట్ లోని హనుమాన్ ఆలయంతో పాటు యాపల్, రామన్ కాలనీ, మారుతి నగర్ తదితర ప్రాంతాల్లోని హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని భక్తులు వేకువ జాము నుండే ఆలయాలకు పోటెత్తడంతో ఆలయాలు భక్తులతో, హనుమాన్ మాలధారణ స్వాములతో కిక్కిరిసి పోయాయి. ఆలయాల్లో మన్యుపాశుపతం, పంచముఖి ఆంజనేయ హవనం, మహా పూర్ణాహుతి, కుంభ సంప్రోక్షణ వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆయా ఆలయాల్లో ఆలయ కమిటీల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.



## లాలాపేటలో "హిందూ సమ్మేళన సభ"కు ఏర్పాట్లు పూర్తి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 12 :

లాలాపేటలోని ప్రొఫెసర్ జయశంకర్ మున్సిపల్ స్టేడియం గ్రౌండ్‌లో శనివారం సాయంత్రం 5:30 గంటలకు నిర్వహించనున్న "హిందూ సమ్మేళన సభ"కు సంబంధించిన ఆహ్వాన గోడపత్రికను ఉత్సవ సమితి సభ్యులు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమితి సభ్యులు మాట్లాడుతూ సభకు కీసర సాయి దత్త పీఠం పీఠాధిపతులు ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. అలాగే ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ శ్రీ రాకా సుధాకర్ ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగించనుండగా, సామాజిక సమరసత వేదిక తెలంగాణ మహిళా కన్వీనర్ శ్రీమతి రుక్మిణి ప్రత్యేక ఉపన్యాసం ఇవ్వనున్నట్లు వెల్లడించారు. హిందూ సమాజ ఐక్యత, సాంస్కృతిక పరిరక్షణ, సామాజిక చైతన్యంపై ఈ సభలో చర్చలు జరగనున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.ఈ సభకు హిందూ బంధువులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఉత్సవ సమితి సభ్యులు పత్రికా సమావేశంలో విజ్ఞప్తి చేశారు.

# సంజయ్ కుమారుడిని వెంటనే అరెస్టు చేయాలి

**బీఆర్ఎస్ శ్రేణులు ధర్నా**

**బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం**








వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 12

చౌటుప్పల్ మండల కేంద్రంలోని శుక్రవారం రోజున రాజకీయ నిరసనలతో హోరెత్తింది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కుమారుడి పై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో బీఆర్ఎస్ శ్రేణులు భారీ ధర్నా నిర్వహించడం జరిగింది. బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు.మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమం స్థానికంగా తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది.?చట్టం అందరికీ ఒక్కటే కావాలి : కూసుకుంట్లఈ ధర్నాను ఉద్దేశించి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పోలీసుల పనితీరుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కేంద్ర మంత్రి కుమారుడు కావడం వల్లే పోలీసులు చర్యలు తీసుకోవడానికి వెనకాడుతున్నారని ఆయన ఆరోపించారు. ?"సామాన్య పౌరుడు తప్పు చేస్తే వెంటనే లాకప్‌లో వేసే పోలీసులు,అధికార పక్షం అండ ఉన్న వారిపై ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారు.చట్టం ముందు అందరూ సమానమే అన్న రాజ్యాంగ సూత్రం ఇక్కడ ఎందుకు అమలు కావడం లేదు, అని ఆయన పోలీసు యంత్రాంగాన్ని నిలదీశారు. ఈ సందర్భంగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ మరిన్ని కీలక వ్యాఖ్యలు చేశారు.?నిష్పక్షపాత విచారణ జరగాలి బండి సంజయ్ కుమారుడిపై వచ్చిన ఆరోపణలపై తక్షణమే పూర్తిస్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. బాధ్యులను తక్షణమే అరెస్ట్ చేసి,వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.పోలీసులు తమ వైఖరి మార్చుకోకపోతే, ఈ నిరసనలను రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మంత్రి పదవి నుండి తొలగించాలి కుమారుడు చేసిన తప్పును కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్న బండి సంజయ్ ను కేంద్ర ప్రభుత్వం మంత్రి పదవి నుండి తొలగించాలని కూసుకుంట్ల డిమాండ్ చేశారు.స్తంభించిన ట్రాఫిక్.. ఉద్రిక్తతబీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున రోడ్డుపై బైఠాయించడంతో చౌటుప్పల్ ప్రధాన కూడలిలో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. పోలీసులు ఆందోళనకారులను సముదాయించే ప్రయత్నం చేసినప్పటికీ, కార్యకర్తలు వెనక్కి తగ్గకుండా ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో హోరెత్తించారు. దీంతో కొంతసేపు అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. చివరకు పోలీసులు జోక్యం చేసుకుని పలువురు నాయకులను అదుపులోకి తీసుకోవడంతో పరిస్థితి సర్దుమణిగింది. ?ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొయ్యడ శేఖర్ గౌడ్, రాజారత్నం, బీఆర్ఎస్ నాయకులు ఢిల్లీ మాధవరెడ్డి, బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి, ఊడుగు మల్లేష్ గౌడ్, సుర్కంటి రాంరెడ్డి, తాడూరి పరమేష్, తోర్పునూరు మల్లేష్ గౌడ్, బాలరాజు, అత్తార్ పాషా, ఉడుగు మల్లేష్ గౌడ్, మునికుంట్ల సత్యనారాయణ గౌడ్, సుర్కంటి శంకర్ రెడ్డి,చెవిగొని మహేష్, ఊదరి రాకేష్, మాజీ ప్రజా ప్రతినిధులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు..



# విద్యార్థులకు స్వీట్లు పంపిణీ

వార్త మిర్రర్, మందమర్రి మే 12:

పట్టణం లోని తెలంగాణ మోడల్ పాఠశాలలో సమ్మర్ క్యాంపుకు హాజరవుతున్న విద్యార్థులకు మండల తహసిల్దార్ సతీష్ కుమార్ శర్మ స్వీట్లు పంపిణీ చేశారు. మంగళవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ హనుమాన్ జయంతిని పురస్కరించుకొని విద్యార్థులకు సీట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని తమ మేధస్సును పెంపొందించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఐటిఐ లో అడ్మిషన్లకు దరఖాస్తుల స్వీకరణ

వార్త మిర్రర్, మందమర్రి మే 12:

2026 - 27 విద్యా సం,,కు గాను ప్రభుత్వ ప్రైవేట్ ఐటిఐ లో అడ్మిషన్లకు నోటిఫికేషన్ విడుదలయిందని ఆసక్తి కలిగిన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ జి దేవానంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఐటిఐ లలో మొదటి దఫా అడ్మిషన్ల కోసం ఇంజనీరింగ్ నాన్ ఇంజనీరింగ్ ట్రేడ్ లలో ప్రవేశాలకు గాను నోటిఫికేషన్ విడుదలైందని, ఈనెల 14 నుండి జూన్ 8వ తేదీ వరకు ఆన్లైన్లో 100 రూపాయలు ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పట్టణంలోని ఐటిఐ లో ఎలక్ట్రిషన్ ఫిట్టర్, డీజిల్ మెకానిక్, డ్రాఫ్ట్ మెన్ సివిల్ , మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్, బేసిక్ డిజైనర్ ఆర్టిషన్ యూజింగ్ అడ్వాన్స్డ్ టూల్ , మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికల్స్ వంటి కోర్సులతో పాటు అడ్వాన్స్డ్ టెక్నాలజీ కోర్సులు( ఏటీసీ) అందుబాటులో ఉన్నాయన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన ఆసక్తి కలిగిన విద్యార్థులు ఎస్ఎస్సి మెమో, ఆధార్ కార్డు, స్టడీ, కులం సర్టిఫికెట్లతోపాటు ఫోన్ నెంబర్, మెయిల్ ఐడి లతో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# విదేశాంగ వైఫల్యమే సంక్షోభానికి మూలం.

**రేవంత్ రెడ్డి హామీలు అమలు జరగాలే.**

**-- సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**

**చమరు నిలువల కోసం యుద్ధం**

**-- కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య**

**స్థానిక సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధం కండి.**

**-- రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్**

**చౌటుప్పల్ లో జరిగిన సిపిఐ ఎం జిల్లా విస్తృతస్థాయి సమావేశం.**








వార్త మీరు చౌటుప్పల్ ప్రతినిధి మే 12

మోది.ఉచిత సలహాలు మానుకొని విదేశాంగ వ్యవహారాలను సరిదిద్దుకోవాలని సిపిఐ ఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలో మంగళవారం జరిగిన సిపిఐఎం జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశం ప్రారంభ సూచికగా ఆ పార్టీ సీనియర్ నాయకులు ఎండి పాషా పార్టీ జెండాను ఆవిష్కరించారు. రొడ్డ అంజయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమెరికా ఇజ్రాయిల్ తో కలిసి ఇరాన్ పై చేస్తున్న ఆక్రమణ యుద్ధం ప్రభావంతో దేశంలో పెట్రోల్ డీజి ల్ గ్యాస్ నిత్యవసర ధరల పెరుగుదల కారణం అయినప్పటికీ విదేశాంగ వ్యవహారాలు మోడీ వైఫల్యాలతోనే దేశంలో ఈ పరిస్థితి నెలకొందన్నారు. అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్న ఇరాన్ రష్యాతో వ్యాపార సంబంధాలను వదిలేసి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు మోకారిల్లుతున్నడు తద్వారా అతి చౌక కు రావలసిన గ్యాస్ డీజిల్ పెట్రోల్ కొరత ఏర్పడి ధరలు పైపైకి ఎగబాకుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విదేశాంగ వైఫల్యం చెంది నేడు మోదీ ప్రజలకు ఉచిత సలహాలు ఇస్తున్నారన్నారు. ప్రజలకు కావలసింది ఉచిత సలహాలు కాదని ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడంకోసం కృషి చేయాలి అన్నారు. ఒకప్పుడు చట్టసభల్లో సమావేశాలు జరుగుతున్నాయంటే ప్రజలకు మేలు జరుగుతుందని అందరు భావించేవాళ్లు. ప్రస్తుతం ఆ పరిస్థితి మారిందని చట్టసభలు ఏర్పాటు చేసి ప్రజలు సాధించుకున్న హక్కులను హరించడానికి చట్టాలను సవరిస్తున్నారని చెప్పారు. దేశంలో ఉన్న 29 చట్టాలను రద్దుపరిచి నాలుగు లేబర్ కోడ్లను ఏప్రిల్ ఒకటి నుంచి అమలు చేస్తున్నారని తద్వారా ప్రజల హక్కులపై దాడి జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ చట్టం, విత్తన చట్టం ద్వారా రైతులకు ఆ చట్టాలు గుది బండగా మారాయని చెప్పారు. దేశంలో మైనార్టీలకు ఎస్సీ ఎస్టీ బీసీలకు వ్యతిరేకంగా పాలన సాగుతుందని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు మైనర్ బాలికపై అత్యాచారానికి ఒడిగట్టాడని చెప్పారు. దేశంలో డీలిమిటేషన్ చేసి తన అనుకూలమైన ఎంపీ ఎమ్మెల్యే స్థానాలను పెంచుకునేందుకుమహిళా బిల్లు.ముసుగులో ప్రవేశపెట్టి ప్రతిపక్షాల ఐక్యతతో బిల్లు వీగి పోయిందన్నారు. నరేంద్ర మోడీ కార్మిక, మహిళా వ్యతిరేకి అని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ఎలక్షన్ల ముందు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చి కేవలం ఉచిత బస్సు ప్రయాణం మాత్రమే అమలు చేస్తూ దళితులకు ఇస్తామన్న 12 లక్షల దళిత బంధు కూలీలకు ఇస్తామన్న 12000, కౌలు రైతులకు ఇస్తామన్న 12,500 మహిళలకు ఇస్తామన్న 2500, కళ్యాణ్ లక్ష్మి తో పాటు తులం బంగారం అమలు జరగలేదన్నారు,. చమరు నిలువల కోసం యుద్ధం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య.పెట్టుబడి సామ్రాజ్యవాద దేశాలలో సమస్యలు పెరిగిపోతున్నాయని ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు తమరు నిల్వలు ఉన్న దేశాలపై దాడి చేస్తూ అమెరికా ఇజ్రాయిల్ తో కలిసి ఇరాన్ పై దాడి చేస్తుందని పేర్కొన్నారు. అమెరికాలో సైతం సోషలిస్టు పార్టీ 51% ఓట్లతో ట్రంపు అభ్యర్థిపై గెలుపొందినట్టు చెప్పారు. అమెరికాతో ఉన్న ఆదాని అంబానీల వ్యాపారం కొనసాగించడం కోసం మోదీ ట్రంప్ కు దాసోహం అయ్యారని చెప్పారు. 140 కోట్ల ప్రజల ఆత్మ అభిమానాన్ని అమెరికాకు తాకట్టు పెట్టారని, అత్యంత సన్నిహితమైన ఇరాన్ దేశంపై ఇజ్రాయిల్ అమెరికా దాడి చేస్తే కనీసం ఖండించే పరిస్థితి లో కూడా మోడీ లేరని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సమస్యల పరిష్కారం కోసం పోరాడాల సిద్ధం కండి. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్.పాలకుల నిర్లక్ష్యంతో అనాదిగా గ్రామాలలో పాతుకుపోయిన సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేయాలి. ఇప్పటికే యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించినట్లు చెప్పారు. అనేక సమస్యలు బహిర్గతమయ్యాయని అప్పు లేని కుటుంబం ఒక్కడు కూడా లేదని పేర్కొన్నారు ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు శరణ్యమని ఆయన పిలుపునిచ్చారు.రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి,కొండమడుగు నరసింహ, కల్లూరు మల్లేశం,మాటూరి బాలరాజు గౌడ్,జల్లెల పెంటయ్య, గుంటూజు శ్రీనివాస్ చారి, జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, గోశిక కరుణాకర్, గంగాదేవి సైదులు, జిల్లా గీత కార్మిక సంఘం అధ్యక్షులు రాగిరి కిష్టయ్య, చౌటుప్పల్ మున్సిపల్ కౌన్సిలర్ బత్తుల జయమ్మ దాసు గౌడ్,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు కృష్ణ, గడ్డం వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు





## వైభవంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 12చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని పాటిమీది శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో దేవాలయ కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సందగళ్ల నాగరాజు, ఊడుగు రమేష్ గౌడ్ ల ఆధ్వర్యంలో శ్రీ హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, స్వామివారికి సుప్రభాత సేవ, అభిషేకాలు, హారతి పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకుని భక్తులకు ఆలయ కమిటీల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం స్వామివారి పల్లకి సేవ, శోభాయాత్రలను కన్నులపండువగా నిర్వహించారు.?ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్, వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, కౌన్సిలర్లు కొసనం రాకేష్ రెడ్డి, దేప రమ్య రాజు, బత్తుల వాణి విప్లవ్, ఊడుగు జ్యోతి రమేష్ గౌడ్, పిల్లలమర్రి మధుసూదన్, బుడ్డ సురేష్, పస్తం గంగారాములు, ?ముత్యాల హనుమంత్ రెడ్డి, ఊడుగు శ్రీనివాస్ గౌడ్, బొడిగె బాలకృష్ణ, దండ అరుణ్ కుమార్, బొబ్బిళ్ళ మురళి, పోలోజు శ్రీధర్ బాబు, సుర్వి నరసింహ, దాచేపల్లి శ్రీనివాస్ ఆలయ పూజారి కిషోర్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు..

# భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి ఉత్సవాలు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 12

శ్రీ హనుమాన్ జయంతి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.చౌటుప్పల్ పట్టణంలోని 9వ వార్డులోని శ్రీ పెరుమాళ్ళ ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలు దేవాలయ కమిటీ అధ్యక్షులు ముత్యాల భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అనెమోని చంద్రయ్య,కలకుంట్ల శివకుమార్, పోలోజు రామాచారి, ఎన్నం బాలరాజు, సామిడి రాఘవరెడ్డి, మంచికంటి భాస్కర్, ముత్యాల మోహన్ రెడ్డి,బొడిగె బాలకృష్ణ, దండ అరుణ్ కుమార్, బొబ్బిళ్ళ మురళి, పోలోజు శ్రీధర్ బాబు,దాచేపల్లి శ్రీనివాస్ తదితరులతో పాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు..



## నీట్ పరీక్ష పేపర్ లీక్ చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

దేవరకొండ మే 12 వార్త మిర్రర్:: నిట్ పరీక్షకు రెండు రోజుల ముందే పేపర్ లిక్ కావడం తో ఎంతో కష్టపడి చదువుకున్న విద్యార్థుల భవిష్యత్తు దారుణంగా మారిందని జాతీయ ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీత నేనావత్ శ్రీను నాయక్ ఒక ప్రకటనలో అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీట్ ను రద్దు చేయడం సరికాదని,వెంటనే సమగ్ర విచారణ జరిపి కారకులైన అధికారులను, నిందితులను కఠినంగా శిక్షించాలని తెలిపారు.నీట్ పరీక్షను రద్దు చేయడం పట్ల తీవ్రస్థాయిలో మండి పడ్డారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

